# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 02 | 02.09.2025 | మంగళవారం | పేజీలు : 02




## జస్టిస్ సుదర్శన్ రెడ్డికి తోడుగా నిలవాలి

- ఉప రాష్ట్రపతి గెలిపించాలి
- మంత్రి కొండా సురేఖ

2లో..





## చెన్నూరు, పాలకుర్తి జలాశయాలకు మహర్దశ

- క్యాబినెట్ ఆమోదంతో నిధుల విడుదలకు మోక్షం
- ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, ఝాన్సీరెడ్డి కృషికి ఫలితం

**పాలకుర్తి వాణి, జనగామ ప్రతినిధి :**

ఎట్టకేలకు పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి కృషికి మోక్ష ఫలితం కలిగింది. పాలకుర్తి, చెన్నూరు రిజర్వాయర్లను పూర్తి చేయడానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. రిజర్వాయర్లతోపాటు కాలువల మరమ్మతుకు కొంతకాలంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నిధులు విడుదల చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలకు దశలవారీగా వినతి పత్రాలు అందజేశారు. పాలకుర్తి, చెన్నూరు రిజర్వాయర్లు పూర్తయితే జనగామ, మహబూబాబాద్, సూర్యపేట జిల్లాల పరిధిలో సుమారు 75000 ఎకరాలు సాగులోకి రానున్నాయని సర్కార్ గ్రహించింది. ఇదే విషయాన్ని ఎమ్మెల్యే కూడా తెలియజేశారు. అలాగే ఉప్పుగల్లు జలాశయ పరిధిలోని కాలువల మరమ్మత్తు చేయాలని కూడా కోరారు. ఫలితంగా క్యాబినెట్ ఆమోదంతో రూ.1015 కోట్ల మంజూరు చేయడానికి మార్గం ఏర్పడింది. అటు ఇదే విషయంపై టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ హనుమండ్ల ఝాన్సీ రెడ్డి కూడా ప్రజాప్రతినిధులకు తెలియజేశారు. ఇద్దరు నారీమణులు పలుమార్లు సీఎం, మంత్రులను కలవడంతో ఎట్టకేలకు నిధుల విడుదల చేసేందుకు సర్కార్ ఆమోదం తెలిపింది. క్యాబినెట్ నిర్ణయంపై చెన్నూరు, పాలకుర్తి గ్రామాలకు చెందిన రైతులతోపాటు వేలాది మంది అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే, ఝాన్సీ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పెండింగ్లో ఉన్న రిజర్వాయర్ పనులు పూర్తి చేసి సాగునీరు అందించి ఆదుకోవాలని కోరుతున్నారు. అలాగే నియోజకవర్గం సస్యశ్యామలమవుతుందని, గత పాలకులు నిర్లక్ష్యం చేశారని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. 2023 ఎన్నికల్లో హామీ ఇచ్చిన మేరకు ఎమ్మెల్యే పట్టుబట్టి మరి సాధించారని ప్రజా ప్రతినిధులు సైతం సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇది స్ఫూర్తితో మరింత ఉత్సాహంగా కార్యకర్తలు పని చేయనున్నారు.



## యూరియా కష్టాలు..!

జనగామ జిల్లా పాలకుర్తి మండలంలో యూరియా ఇబ్బందులతో రైతన్నలు నానా అవస్థలు పడుతున్నారు. ఉదయాన్నే ఎరువుల దుకాణాల వద్ద వరుసలు కట్టారు. వర్షం రావడంతో వరుస క్రమంలో పాదరక్షలను ఉంచారు. రోజంతా యూరియా కోసం అన్నదాతలు పడిగాపులుపడ్డారు. తిండి తిప్పలు మానేసి వ్యవసాయ పనులకు సైతం వెళ్లకుండా యూరియా కోసం ఆశగా నిరీక్షణగా ఎదురు చూశారు. గత 5 రోజులుగా యూరియా కోసం రైతులకు తిప్పలు తప్పడం లేదు. సొసైటీ కేంద్రానికి వేలాది మంది రైతులు వచ్చారు.

*- పాలకుర్తి వాణి, పాలకుర్తి*





## ఘనంగా పోతన జయంతి

2

## పాలకుర్తిలో నవరాత్రుల కోలాహలం



పాలకుర్తి వాణి | 2 | epaper.palakurthivani.com
మన పల్లె.. మన ముచ్చట్లు | మంగళవారం | 02.09.2025

# బీసీల రిజర్వేషన్ల అమలు చరిత్రాత్మకం

- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కుమారస్వామిగౌడ్
- సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం



**పాలకుర్తివాణి, పాలకుర్తి :** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు వీలుగా అసెంబ్లీలో బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించడం చరిత్రాత్మకమని కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు గీరగాని కుమారస్వామి గౌడ్, చాకలి ఐలమ్మ మార్కెట్ చైర్పర్సన్ లావుడియా మంజుల భాస్కర్ నాయక్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ బిల్లుల ఆమోదానికి సహకరించిన సీఎం రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ,టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి,మంత్రివర్గ ఉప సంఘం సభ్యులు,బిల్లుకు మద్దతు తెలిపినా నేతలకు కృతజ్ఞతలు తెలిపారు. జనాభా వాటా ప్రకారం BC లకు రాజకీయాల్లో అవకాశాలు కల్పించాలన్న రాహుల్ గాంధీ ఆశయాలన నెరవేర్చే క్రమంలో మంచి పరిణామం జరిగిందని,తెలంగాణ స్ఫూర్తితో దేశవ్యాప్తంగా బీసీలకు రిజర్వేషన్లు అమలయ్యేందుకు కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని,తెలంగాణ రాష్ట్రంలో బలహీనవర్గాలను పదేళ్లపాటు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ కేసీఆర్ ప్రభుత్వం అణగదొక్కారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు గడ్డం యాక సోమయ్య,కారు పోతుల శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ లు వీరమనేని యాకాంత రావు, జలగం కుమార్, కమ్మగాని నాగన్న, ఆదినారాయణ, ఐలేష్ యాదవ్,లావుడియా భాస్కర్ నాయక్ గాదపాక ఎల్లయ్య, బత్తిని సురేష్, పెనుగొండ రమేష్, ఎండి సలీం, గిల్ల కత్తుల సుధాకర్,సోమ శ్రీకాంత్, గడ్డం బాబు, నారగాని ఎల్లయ్య,మంగ శోభన్ బాబు, నిరటి చంద్రయ్య,వాసూరి శ్రీనివాస్,కమ్మగాని యాకయ్య, బానోతు రవీందర్,లావుడియా సోమన్న, కూనూరు కృష్ణమూర్తి,బత్తిని అశోక్, మజ్జిగ శ్రీశైలం,మజ్జిగ కొమురయ్య, లావుడియా శ్రీను, పోగు ఆంజనేయులు వివిధ గ్రామ అధ్యక్షులు,ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.



## మాన్యపు భుజేందర్‌కు పురస్కారం

**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్:** ఆగస్టు 31న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పల్నాడు జిల్లా నరసారావు పేటలో తెలుగు భాషా దినోత్సవం తెలుగు తేజం పురస్కార మహోత్సవం, వ్యవహారిక భాషా పితామహుడు గిడుగు రామమూర్తి పంతులు జయంతి నిర్వహించారు. అంతర్జాతీయ శ్రీ శ్రీ కళావేదిక ఆధ్వర్యంలో తెలుగు భాషకు తెలుగు సాహిత్యానికి కవులు, కళాకారులు, రచయితలు చేస్తున్న కృషిని గుర్తించి తెలుగు తేజం అవార్డు తెలుగు భాష సేవా పురస్కారాలను అందించారు. జనగామ జిల్లా పాలకుర్తి మండలం బమ్మెర గ్రామానికి చెందిన పోతన సాహిత్య కళా వేదిక అధ్యక్షులు మాన్యపు భుజేందర్ కు శ్రీశ్రీ కళా వేదిక నుండి ఆహ్వానం రాగా.. భుజేందర్‌కు అవార్డు, పురస్కారం దక్కింది. శ్రీశ్రీ కళా వేదిక జాతీయ చైర్మన్ సీఈఓ కత్తిమండ ప్రతాప్, ప్రధాన కార్యదర్శి పార్థసారథి, ఈశ్వరీ భూషణం, జాతీయ కన్వీనర్ శాంతాబాయి, ఏపీ గ్రంథాలయ సంస్థల చైర్మన్ కోటేశ్వరరావు, నరసారావు పేట స్థానిక శాసనసభ్యులు చదలవాడ రవీంద్రబాబు చేతుల మీదుగా భుజేందర్ కు వరించాయి. గజమాల, తలపాగాతో సన్మానించారు.



## రేవూరిని కలిసిన ఎమ్మెల్యే నాగరాజు

**పాలకుర్తివాణి, హనుమకొండ :** హైదరాబాద్ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డితో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రేవూరికి ఆయన జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఇరువురు నియోజకవర్గ అభివృద్ధిపై సమాలోచనలు చేశారు. కాంగ్రెస్ నాయకులు మన్నే బాబు రావు, మహమ్మద్ చోటే, నక్క కొమురెల్లి యాదవ్ పాల్గొన్నారు.


## భాగవత విలువలను పాటించాలి

### డాక్టర్ శంకరమంచి శ్యాం ప్రసాద్



**పాలకుర్తి వాణి, పాలకుర్తి:** విద్యార్థులు సాంకేతికంగానే కాకుండా సామాజిక విలువల్ని పెంపొందించుకోవటానికి భాగవత పద్యాలను నేర్చుకోవాలని పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన సాహితీవేత్త డాక్టర్ శంకరమంచి శ్యాం ప్రసాద్ అన్నారు. సోమవారం పాలకుర్తి మండలం బమ్మెర ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు శ్రీ రామ్మోహన్ రావు అధ్యక్షతన జరిగిన సదస్సులో శంకరమంచి మాట్లాడుతూ మహాభాగవతం అజరామరమైనటువంటి రచన అని కవిత్వం అనే పాలల్లో భక్తి అనే పంచదారను కలిపి రసాయనంలా తయారుచేసి జాతికి అందించిన మహాకవి బమ్మెర పోతన అన్నాడు. భక్తితో పాటు సామాజిక విలువల్ని మానవీయ మూల్యాలను ప్రబోధించిన పోతన భాగవతాన్ని విద్యార్థులు అధ్యయనం చేయాలని చెప్పారు. పోతన పద్యాలను నేర్చుకున్న విద్యార్థులకు పురస్కారాన్ని అందజేయడం జరుగుతుందని ఆయన ప్రకటించారు.ఈ కార్యక్రమంలో చరిత్ర పరిశోధకులు కేవీజీకే ఆచార్యులు ఎస్ శ్రీకాంత్ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## జస్టిస్ సుదర్శన్ రెడ్డికి తోడుగా నిలవాలి : కొండా సురేఖ



**పాలకుర్తి వాణి, హనుమకొండ :** తెలంగాణ బిడ్డ జస్టిస్ సుదర్శన్ రెడ్డికి తోడుగా నిలిచి భారత ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా గెలిపిద్దామని రాష్ట్ర మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు. ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డి పరిచయ కార్యక్రమం హైదరాబాద్‌లో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి సురేఖ హాజరయ్యారు. రాజ్యాంగం మీద సంపూర్ణ అవగాహన... దాన్ని ఆకలింపు చేసుకున్న వ్యక్తినే ఇండియా కూటమి బరిలోకి దింపిందని చెప్పారు. భారత రాజ్యాంగం పరిరక్షించబడాలంటే సుదర్శన్ రెడ్డి గెలవాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. గెలుపు కోసం అందరూ కృషి చేస్తామని మంత్రి కొండా సురేఖ పునరుద్ఘాటించారు.

## ఘనంగా పోతన జయంతి వేడుకలు



**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పాలకుర్తి మండలంలోని బమ్మెర గ్రామంలోబీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పోతన జయంతి (భాగవత ఉద్భవ దినం) నీ ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మహాకవి పోతన కు బమ్మెర బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జోగు గోపి నివాళులర్పించి మహా కవిని స్మరించుకుంటూ అనంతరం వారు మాట్లాడుతూ పోతన గొప్పతనాన్ని వివరిస్తూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సూచన మేరకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు బమ్మెర పోతనను 7.5 కోట్లతో పోతన మందిరాన్ని మరో బాసరగా తీర్చిదిద్దాలని ఉద్దేశంతో అభివృద్ధి చేశారు.పోతన జయంతి ఉత్సవాలకు పూర్తి సహకారం అందించారు.ఈ పోతన జయంతి ఉత్సవ కార్యక్రమంలో యేన్నకుస య్యాకయ్య, జంపాల రాజు,దేవసాని నరేష్, శివరాత్రి సోమయ్య, దేవసాని గట్టయ్య, బొంకురి యాకయ్య, ఏనుగుతల రవి, పల్లపు ఐలయ్య వంగాల గణేష్ పాల్గొన్నారు.



## మహా అన్నదానం

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** మండల కేంద్రంలోని గుడివాడ చౌరస్తాలో నవరాత్రి ఉత్సవాలు గత కొద్ది సంవత్సరాలుగా వైభవంగా కొనసాగుతున్నాయి. వేడుకల్లో భాగంగా గుడివాడ విఘ్నేశ్వర కమిటీ ఆధ్వర్యంలో సోమవారం మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.

## నవరాత్రి ఉత్సవాల కోలాహలం



**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** నవరాత్రి ఉత్సవంలో భాగంగా పాలకుర్తి తో పాటు మండల వ్యాప్తంగా గణనాథులకు ఘనంగా పూజలు నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో భజన ఆటపాటలతో ఎంతో వైభవంగా కోలాటాలతో భక్తులు గణనాథునికి పూజలు నిర్వహించారు. మహిళలు కుకుమార్చన పూజలు , ప్రసాదాలు, గణనాథునికి సమర్పించారు.

The imprint line should be printed legibly as Printed by Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, printed at and published at 4 109/3, palakurthy, Jangaon district editor DHEERAVATH SREENU NAIK.